www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 5 నవంబర్ 2022
5
కాకినాడ



7న తాళ్లరేవులో స్పందన

ప్రజాశక్తి- తాళ్లరేవు
స్పందన జిల్లాస్థాయి కార్యక్రమం ఒక్కో నియోజకవర్గంలో నిర్వహించనున్న కారణంగా తాళ్లరేవు మండలంలో ఈ నెల 7వ తేదీన స్పందన నిర్వహించనున్నట్లు కాకినాడ ఆర్డిఒ వి.రమణ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆర్డిఒ రమణ తాళ్లరేవు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమానికి కాకినాడ జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తోపాటు ప్రజాప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొంటారన్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు త్వరగా చేయాలని ఎంపిడిఒ ఎం.అనుపమ, తహశీల్దార్ పోతురాజుకు ఆదేశాలు జారీ చేశారు. మండల పరిధిలో ప్రజలు స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట హౌసింగ్ ఎఇ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సూరిబాబు, కోరంగి కోరంగి ఎస్.ఐ. పి శ్రీనివాస్‌కుమార్, ఆర్.ఐ. రవితేజ తదితరులు పాల్గొన్నారు.


కరుణాకరరెడ్డిని సన్మానిస్తున్న ఎఎస్‌పి శ్రీనివాస్, పోలీసు అధికారులు

సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలకు చెక్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్
ఆన్లైన్ ద్వారా నగదు దోచుకుంటున్న సైబర్ నేరస్తులను, వారు అవలంబిస్తున్న విధానాలను సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉప యోగించుకుని అరికట్టాలని అదనపు ఎస్‌పి శ్రీనివాస్, సిబ్బందికి సూచించారు. శుక్రవారం కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సాంకేతిక పరిజ్ఞానంపై పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న న్యాయం, ఎందుకు అనుగుణంగానే పోలీసులు కూడా సాంకేతి కతను అందిపుచ్చుకోవాలన్నారు. ప్రధానంగా సైబర్ క్రైమ్ అరికట్టేందుకు దృష్టి సారించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా హైదరాబాదు నుంచి వచ్చిన ఐ క్యూబ్ సొల్యూషన్ సాఫ్ట్‌వేర్ ప్రోడక్ట్ ఎండి కరుణాకర్ రెడ్డిని కార్యక్రమం అనంతరం సన్మానించారు. కార్యక్రమంలో డిఎస్‌పి అంబికా ప్రసాద్, విభీమారావు, కాకినాడ దిశ, పెద్దాపురం ఇన్చార్జి డి.ఎస్.పి పి మురళీకృష్ణ, క్రైమ్ డిఎస్‌పి ఎస్ రాంబాబు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు, పోలీసు అధికారులు

సారా తయారీని నిర్మూలించాలి

ప్రజాశక్తి- కాకినాడ కార్పొరేషన్
నాటు సారాయి తయారీ, రవాణా, అమ్మకంలను పూర్తిగా నిర్మూలించాలని ఏపీ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కమిషనర్ రవిశంకర్ అయ్యనార్ జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కాకినాడ జిల్లా ఎస్పీ ఎం రవీంద్రనాథ్ బాబుతో పాటు అదనపు ఎస్పి పి.శ్రీనివాస్, అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ సిహెచ్.అజయ్ కుమార్ సింగ్, ఇతర ఎస్ఈబి., అధికారులు పాల్గొన్నారు.

ఇథనాల్ ప్లాంట్‌తో రైతులకు లబ్ధి

500 మందికి ఉద్యోగ అవకాశాలు : శంకుస్థాపన సభలో సిఎం జగన్


ఇథనాల్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, గోకవరం
వర్షాలు, వాతావరణ పరిస్థితుల కారణంగా బియ్యం విరిగిపోయినా, చెడిపోయినా కూడా ఈ పంటలకు సరైన ధర అందించాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్రంలో ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు జరుగుతోందని సిఎం జగన్ తెలిపారు. ఇథనాల్ ప్లాంట్‌తో రైతులకు మరింత లబ్ధి చేకూరనుందని ప్రకటించారు. పంట పండించిన ఏ ఒక్క రైతు నష్టపోకుండా చూడటమే ప్రభుత్వ అంతిమ ధ్యేయమని వివరించారు. గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి వద్ద రూ.270 కోట్లతో టెక్ మహీంద్ర గ్రూప్‌నకు చెందిన అస్సాగో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్న బయో ఇథనాల్ యూనిట్ నిర్మాణ పనులకు టెక్ మహీంద్ర సిఇఒ గుర్నానీతో కలిసి సిఎం శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. ఇథనాల్‌ను ప్లాంట్‌తో రైతులు, నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతుందన్నారు. 2 లక్షల లీటర్ల సామర్థ్యంతో ఏర్పాటయ్యే ఈ ప్లాంట్‌లో బ్రోకెన్ రైస్‌తో ఇథనాల్ తయారీ చేస్తారని తెలిపారు. పాడైపోయిన ఆహార ధాన్యాలు, నూకలు, వ్యవసాయ ఉత్పత్తుల అవ శేషాలు వినియోగిస్తారన్నారు. ఇథనాల్‌తో పాటు పశువుల దాణా, చేపల మేతకు ఉపయోగపడే ప్రొటీన్ ఫీడ్‌ను బై ప్రొడక్ట్ కింద ఉత్పత్తి చేస్తారని పేర్కొన్నారు. వర్షాల కారణంగా రంగు మారిన ధాన్యానికి కూడా ఫ్యాక్టరీ వల్ల మంచి ధర లభిస్తుందని సిఎం తెలిపారు. స్థానిక ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు విజ్ఞప్తి మేరకు ఏలేరు కుడి కాలువ నిర్మాణం కోసం రూ.50 కోట్లు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కాలువ పనులతో 15 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు.

రోజుకు 200 లీటర్ల ఇథనాల్ ఉత్పత్తి

రాజమహేంద్రవరానికి సమీపంలోని ఎపిఐఐసి ఇండస్ట్రియల్ పార్క్‌లో 20 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ ప్లాంట్ ద్వారా రోజుకు 200 కిలోలీటర్ల బయో ఇథనాల్ ఉత్పత్తి అవుతుందని సిఎం జగన్ వివరించారు. ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా 100 మందికి, పరోక్షంగా 400 మందికి ఉపాధి లభించనున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్‌ను జీరో లిక్విడ్ డిశ్చార్జ్ పద్ధతిలో కట్టడం వల్ల కాలుష్యానికి కూడా అవకాశాలు చాలా తక్కువగా ఉంటుందన్నారు. దేశంలో ముడి చమురు దిగుమతుల బిల్లును తగ్గించుకోవడంతో పాటు హరిత ఇంధన వినియోగాన్ని పెంచడం ద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందన్నారు. 2025-26 నాటికి ప్రతి లీటరు పెట్రోల్‌లో 20 శాతం బయో ఇథనాల్ మిశ్రమం కలపడాన్ని తప్పనిసరి చేస్తూ ఇటీవలే కేంద్రం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ప్రస్తుతం లీటరు పెట్రోల్‌లో 8.41 శాతం ఇథనాల్ మిశ్రమం ఉంటుందని వివరించారు. కోటి లీటర్ల ఇథనాల్‌ను వినియోగించడం ద్వారా 20 వేల టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గుతున్నట్లు పలు పరిశీలనల్లో వెల్లడైందన్నారు. దీంతో ఇథనాల్ ఉత్పత్తి రంగంలో ఒక్కసారిగా కేంద్ర ప్రభుత్వం భారీ లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. దీంతో అనేక సంస్థలు ఈ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నట్లు సిఎం జగన్ వివరించారు. కార్యక్రమంలో మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, తానేటి వనిత, దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎంపీలు భరత్‌రామ్, అనురాధ, వంగా గీతా, ఎంఎల్‌ఎలు జ్యోతుల చంటిబాబు, చిర్ల జగ్గిరెడ్డి, కురసాల కన్నబాబు, సత్తి సూర్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

హరిత ఇంధన రంగంలో అగ్రగామిగా ఎపి

- సిఇఒ గుర్నానీ
భూ కేటాయింపుల నుంచి అన్ని అనుమతులు త్వరితగతిన మంజూరు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిందని అస్సాగో ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆశీష్ గుర్నానీ తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా హరిత పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. భవిష్యత్‌లో ప్రత్యామ్నాయ ఇంధన కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ప్లాంట్‌లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఈఓ ప్రకటించారు.

కళలపై యువత దృష్టి సారించాలి

జిల్లా యువజన ఉత్సవాలు ప్రారంభించిన జెసి

ప్రజాశక్తి కాకినాడ
యువత కళలపై దృష్టి సారించడం వల్ల ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంత పెంపొందుతాయని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్ఎఫ్ సిఎల్ రోడ్డు లోని సత్కళవాహిని ఆడిటోరియంలో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కాకినాడ జిల్లా స్థాయి యువజన మహోత్సవాలకు జేసీ ఎస్.ఇలక్కియ అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖ్యాత జైన్, సెట్రాజ్ సీఈవో డీఎస్ సునీత తదితరులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం జెసి మాట్లాడుతూ జిల్లాలో 15-29 సంవత్సరాల మధ్య వయసు గల యువతీ యువకులకు వివిధ సాంస్కృతిక అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు, రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులను జాతీయస్థాయి పోటీలకు పంపించనున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎక్కువ మంది అర్హత సాధించి, జాతీయ స్థాయిలో కాకినాడ జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా ప్రతిభతో రాణించాలన్నారు. జేసీ పోటీలలో పాల్గొంటున్న యువతకు శుభాభినందనలు తెలిపారు. అసిస్టెంట్ కలెక్టరు ప్రఖర్ జైన్ మాట్లాడుతూ యువజన సర్వీసుల శాఖ నిర్వహి స్తున్న యువజన మహోత్స వాలు యువత తమ ప్రతిభను ప్రదర్శించడానికి చక్కటి వేదిక అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. సెట్రాజ్ సీఈవో డీఎస్ సునీత మాట్లాడుతూ గతంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో నిర్వహించే జిల్లా స్థాయి యువజన ఉత్సవాలకు 300 నుంచి 400 మంది యువత మాత్రమే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే వారన్నారు. కాకినాడ జిల్లాలో మొదటిసారిగా గూగుల్ లింక్ ద్వారా యువజన ఉత్సవాలకు సుమారు 603 మంది యువత 29 అంశాల పోటీల్లో పాల్గొనేందుకు తమ పేర్లను నమోదు చేసుకున్నారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సత్కళవాహిని సంగీత కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణ మాచార్యులు, సెట్రాజ్ మేనేజర్ కె. కాశీవిశ్వనాథ్, వివిధ పోటీ విభాగాల న్యాయ నిర్ణేతలు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెసి ఇలాక్కియ

చాకిరి తప్ప .. కనీస వేతనాలు లేవు..!

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బేబీ రాణి


సమావేశంలో మాట్లాడుతున్న బేబిరాణి

ప్రజాశక్తి - పిఠాపురం
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ వర్కర్లతో చాకిరి చేయించుకుంటు న్నారు తప్ప కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబీరాణి అన్నారు. స్థానిక మున్సిపల్ కళ్యాణమండపంలో శుక్రవారం జరిగిన ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిఠాపురం ప్రాజెక్టు ఏడవ మహాసభలో ముఖ్యఅతిథిగా బేబీ రాణి మాట్లాడారు. మేము గాని అధికారంలోకి వస్తే స్కీమ్ వర్కర్లను రెగ్యులరైజ్ చేస్తామని వైసిపి ఎన్నికల ముందు హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి మూడు ఏళ్లు కావస్తున్నా నేటికీ హామీ హామీగానే ఉండిపోయిందన్నారు. మాట తప్పం మడమ తిప్పం అని చెప్పిన జగన్ మాట తప్పారన్నారు. అంగన్‌వాడీ సూపర్వైజర్ పోస్టులకు పరీక్షలు రాసి పాసైన వారినీ సూపర్వైజర్‌గా నియమించకుండా కోర్టు ఏం చెబుతోందో అది చూడ కుండా మెర్జ్ సెంటర్‌లో ఎవరైతే ఇన్చార్జిలు సూపర్వై జర్‌గా ఉన్నారో వాళ్లకి రూ.5000 ఇచ్చి వారిని సూపర్వైజర్‌గా చేస్తూ పరసర్పర తగాదాలు పెడుతున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలన్నారు. కోర్టు చెప్పేంత వరకు ఏవిధమైన సూపర్వైజర్లను నియమించకూడదన్నారు. అంగన్‌వాడీలపై రాజకీయ వేధింపులు సరికాదన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులు తక్షణం విడుదల చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం అమలు చేయాలని గ్రాడ్యుటి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 18వ తేదీన కాకినాడలో జిల్లా మహాసభ, 25,26 తేదీల్లో గుంటూరులో రాష్ట్ర మహాసభలు, డిసెంబర్ 6,7, 8,9 తేదీల్లో తమిళనాడులోని మధురైలో ఆల్ ఇండియా మహాసభలు జరుగుతాయని ఆమె తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక : అనంతరం పిఠాపురం ప్రాజెక్టు నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్య క్షులుగా కె చిన్నా, అధ్యక్షురాలుగా సిహెచ్ రామప్రభ,ప్రధాన కార్యదర్శిగా డి పద్మావతి, ఉపాధ్యక్షురాలుగా కె సత్యవతి, ట్రెజరీగా తులసిదేవి, కమిటీ సభ్యులుగా బేబీ, ప్రశాంతి, విజయశాంతి, సత్యవతి, అన్న పూర్ణ, బేబిరాణి, హేమలత, వెంకట లక్ష్మీ, అమల, నళిని, సూర్యకాంతం, ఉదయశ్రీ, ప్రజావాణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రాజకీయ వేధింపులు ఆపాలి

ప్రజాశక్తి - పెద్దాపురం
అంగన్‌వాడీలపై రాజకీయ వేధింపులు ఆపేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు)జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ చంద్రావతి డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు పుప్పాల సావిత్రి అధ్యక్షతన జరిగిన మహాసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో అంగన్‌వాడీలపై రాజకీయ నాయకుల పెత్తనం విపరీతంగా పెరిగిందన్నారు.ప్రభుత్వం అంగన్వాడి వ్యవస్థను నాశనం చేసేందుకు నూతన విద్యా వ్యవస్థను తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం కంటే అదనంగా వెయ్యి రూపాయలు వేతనం ఇస్తామని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి వేతనాలు పెంపుదల చేయలేదన్నారు.నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నా వేతనాలు మాత్రం పెంచకపోవడం అన్యాయమ న్నారు. అంగన్‌వాడీల సమస్యలను తక్షణం పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మహాసభల నివేదికను సంఘ కార్యదర్శి దాడి బేబీ ప్రవేశపెట్టగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.ఈ మహాసభలో ప్రజా నాట్యమండలి కళాకారులు డి.కృష్ణ, డి సత్యనారాయణ, స్నేహలతల బందం అభ్యుదయ గీతాలను ఆలపించారు.ఈ మహాసభలో సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, డిక్రాంతి కుమార్, ఇ.ఉమామహేశ్వరి,వన కుమారి,టి ఎల్ వి నాగమణి,రత్నం, కుమారి, శుభారత్నం, మంగ, అన్నపూర్ణ, గంగా రత్నం తదితరులు ప్రసంగించారు.



మహాసభలో ప్రసంగిస్తున్న చంద్రావతి

పన్నుల సమస్యలు తెలిపేందుకు ప్రత్యేక వాట్సాప్ నంబర్

ప్రజాశక్తి- కాకినాడ
జిఎస్‌టి, రాష్ట్ర పన్నులకు సంబంధించి వ్యాపారస్తులు తమ సమస్యలు, ఫిర్యాదులను తెలియజేసేందుకు వాణిజ్య పన్నుల శాఖ ప్రత్యేక వాట్సాప్ నంబర్ సేవలను ప్రారంభించిందని విశాఖపట్నం జిఎస్‌టి ఆడిట్, ఎన్ ఫోర్స్‌మెంట్ విభాగం అదనపు కమిషనర్ శీతాళం శేఖర్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పరిధిలోని వ్యాపారస్తులు తమ సమస్యలను ఫిర్యాదులను 9154970483 వాట్సాప్ నంబర్‌కు విన్నవించుకోవచ్చునని అయన తెలియజేశారు. అదే విధంగా పన్ను ఎగవేతదారుల కార్యకలాపాలను గూర్చిన వివరాలను పై వాట్సాప్ నంబర్ కు సమాచారం అందించాలని, తద్వార రాష్ట్ర ఆదాయ వద్ధికి తోడ్పడాలని కోరారు. సదురు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. కాకినాడ జిల్లా పరిధిలోని వ్యాపారులందరు ఈ సదుపాయం వినియోగించుకోవాలని కాకినాడ డివిజన్ (రాష్ట్ర పన్నులు) జాయింట్ కమిషనర్ సుమతి తెలియజేశారు.

ఆరుద్ర కేసును స్వీకరించిన మహిళా కమిషన్

ప్రజాశక్తి - కాకినాడ క్రైం
తాడేపల్లిలో మహిళపై చేయి చేసుకున్న ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ దృష్టి సారించింది. బాధితురాలికి న్యాయం చేసేందుకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ శుక్రవారం సీఎంఒ అధికారులతో చర్చించారు. బాధితు రాలు ఆరుద్ర కేసును రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించింది. ప్రస్తుతం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న ఆమె త్వరగా కోలుకునేలా చికిత్సకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వాసిరెడ్డి పద్మ వైద్యులకు సూచనలిచ్చారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి విచారణ వివరాలను కమిషన్‌కు సమర్పించాలని కాకినాడ జిల్లా ఎస్పి ఎం.రవీంద్రనాథ్ బాబుకు లేఖలో ఆదేశించింది.

రైతులకు మద్దతు ధర కల్పించాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్
ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోళ్ళలో కచ్చితమైన నాణ్యత ప్రమా ణాలు పాటించి రైతులకు మద్దతు ధర అందేలా చూడాలని జిల్లా ఫౌర సరఫరాల శాఖ ప్యాకల్టీ కిషోర్ అన్నారు. సామర్లకోట ఎంపిడిఒ కార్యాల యంలో శుక్రవారం మండల పరిధిలో 21 రైతు భరోసా కేంద్రాల పరిధిలో ప్రారంభించనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేపట్టే సిబ్బందికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమంను వీడియో ద్వారా, ప్రయోగాత్మకంగా వివరించి శిక్షణలు ఇచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీనరసకుమారి, ఎఒ పి.పవిత్ర, డిప్యూటీ తహశీల్దార్ గోవిందు, ఆర్ శ్రీనివాసులు హాజర య్యారు. రైతులు ఖచ్చితంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ధాన్యం కొనుగోలు వేళలో మొబైల్ యాప్‌లో పలు దశల్లో చేపట్టాల్సిన నమోదులపై అవగాహనకల్పించారు. రైతులకు నాణ్యత, తేమ శాతంపై వివరించాలన్నారు. కార్యక్రమంలో మండల పరిధిలో ఆర్‌బికెల సిబ్బంది, విఆర్వోలు, గ్రామ కార్యదర్శులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.1,11,116 విరాళం

ప్రజాశక్తి - సామర్లకోట
స్థానిక కుమారరామ భీమేశ్వరస్వామి నిత్య అన్నదానానికి కాకినాడకు చెందిన మంకీ మైండ్స్ మీడియా సంస్థ ప్రతినిధులు రూ.లక్షా11,116లు విరాళంగా శుక్రవారం ఆలయ ఇఒ డి నాగమల్లేశ్వర రావుకు చెక్కును అందజేశారు. అనంతరం దాత కుటుంబీకులకు స్వామి అమ్మవారి చిత్రపటాన్ని ఇఒ అంద జేశారు. కార్యక్రమంలో మట్టపల్లి రమేష్ బాబు, వేద పండితులు సోమేశ్వర శర్మ, రాంబాబు, జోగారావు పాల్గొన్నారు.

బకాయిలు కోరుతూ కోవిడ్ వారియర్స్ ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ
కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన కోవిడ్ వారియర్స్ కి బకాయి జీతాలు చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఇంద్రపాలెం లాకులు అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ బాబ్జి, సిఐటియు జిల్లా కోశాధికారి ఎంవి రమణలు మాట్లాడుతూ కరోనా సమయంలో తమ ప్రాణాలు పణంగా పెట్టి కోవిడ్ వచ్చిన వారికి సేవలందించిన కోవిడ్ వారియర్లకు జిల్లాలో ఆరు నెలలు బకాయి జీతాలు తక్షణమే వారి అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. వీరి జీతాల బకాయిలు చెల్లించాలని పలుమార్లు ఆందోళనలు చేపట్టి జిల్లా అధికారులకు విన్నవించుకున్నప్పటికీ పరిష్కారం చేయకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారన్నారు. అంతేకాక వారిని అర్ధాంతరంగా పనుల నుంచి తొలగించారన్నారు. అర్హత ఉన్న వారందరినీ వైద్య శాఖలో నియమించాలని డిమాండ్ చేశారు. తబకాయి జీతాలు చెల్లించకుంటే సిఐటియు అనుబంధ సంఘాలతో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో శ్రీరామ్, ఎస్ వీరేంద్ర, నాగమణి, టి వసంత, శ్రీలత, పి కుమారి, ఎస్ రాజేష్, డి శంకర్, ఎం అప్పన్న తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రపాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న వారియర్స్

కార్టూ'నిజం'



అక్రమ అరెస్టులు, అడ్డుగోలు ఆంక్షలు,
అడ్డుకోవడాలు, నిర్బంధాల్లోనా సార్..!!


అయ్యన్నపాత్రుడితో మాట్లాడుతున్న యనమల, వనమాడి, వర్మ , వరుపుల రాజా

అయ్యన్నపాత్రుడికి పరామర్శ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్
మాజీ మంత్రి టిడిపి సీనియర్ నాయకుడు అయ్యన్నపాత్రుడిని కాకినాడ జిల్లాకు చెందిన పలువురు టిడిపి నేతలు శుక్రవారం విశాఖలో పరామర్శిం చారు. ఎంఎల్‌సి యనమల రామకష్ణుడు, మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు, ఎస్‌విఎస్‌ఎన్ వర్మ, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల రాజా తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు. పోలీసులు దురుసుగా వ్యవహరించి అరెస్టు చేసిన తీరును ఆయన్ను అడిగి తెలుసుకుని ఇది ప్రభుత్వ నిరంకుశ పాలనకు ఈ సంఘటన పరాకాష్ట అని నేతలు మండిపడ్డారు. అయ్యన్నకు టిడిపి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా పలు టిడిపి నాయకులు తెలిపారు.

జడ్‌పిటిసి సాగర్ పుట్టినరోజున రక్త దానం

ప్రజాశక్తి- తాళ్లరేవు
తాళ్ళరేవు క్రీమ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాంగణంలో శు క్రవారం తాళ్లరేవు జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్ పుట్టినరోజును పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మండలం పరిధిలోని ఆయన అభిమా నులు, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు. కాకినాడ రోటరీ బ్లడ్ బ్యాంక్ వైద్యుల బందం రక్తదాతల నుండి 85 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కాగా రక్తదాన శిబిరంలో 32 మంది మహిళలు రక్తదానం చేయడం విశేషం. సుమారు 40 శాతం మహిళలు రక్తదానం చేయడం రికార్డు అని రోటరీ క్లబ్ డాక్టర్ కామరాజ్ అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మండలం పరిధిలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, తాళ్ళరేవు, యానం ప్రాంతాల పాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సాగర్‌ను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. జడ్‌పిటిసి సాగర్ మాట్లాడుతూ రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్‌తో పాటు ఏడాది పాటు రూ.లక్ష ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కుడుపూడి శివన్నారాయణ, సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు టిల్లపూడి నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ ధూళిపూడి నాగేంద్రప్రసాద్, కొపనాతి నాగరాజు, సర్పంచులు ముద్దన శివరామ ప్రసాద్, ఉపసర్పంచ్‌లు పంపన రామకృష్ణ, చక్కపల్లి లక్ష్మణ్, దెయ్యాల సత్యనారాయణ, దున్న శ్రీకాంత్, చిట్టూరి చలపతి, నందికోల్ల శ్రీమన్నారాయణ తాళ్లరేవు లైన్స్ క్లబ్ అధ్యక్షులు బిల్లకుర్తి శ్రీనివాసరెడ్డి, లయన్స్ ప్రతినిధులు, సాగర్ అభిమానులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న మహిళలు

కిడ్నాప్ కేసులో నలుగురు అరెస్టు

మామిడికుదురు : నగరం గ్రామంలో వివాహిత కిడ్నాప్ కేసులో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి శుక్రవారం కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ ఎస్.కె.జానీభాషా తెలిపారు. మగటపల్లికి చెందిన సరెళ్ల సాయినందిని, కె.దుర్గాప్రసాద్ ప్రేమికులు. వీరు ఈ ఏడాది అక్టోబర్ 14న భద్రాచలంలో వివాహం చేసుకున్నారు. ఇది నచ్చని యువతి కుటుంబ సభ్యులు అదే నెల 26న రాజోలు నుంచి మగటపల్లి వస్తున్న జంటతో పాటు ప్రసాద్ తల్లిపై దాడి చేసి నందినిని కిడ్నాప్ చేశారు. దీంతో భర్త కిడ్నాప్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సెల్‌ఫోన్ సిగ్నల్, సిసి పుటేజీల ఆధారంగా నందిని పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక ఇంట్లో ఉన్నట్లు గుర్తించారు. ఆమెను పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించారు. ఇరువురితో మాట్లాడారు. భర్త వద్దే ఉంటానని నందిని పేర్కొనడంతో కిడ్నాప్‌నకు పాల్పడిన నలుగురిని అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు.

దస్త్రాలు లేని వాహనదారులకు జరిమానా

ఆలమూరు : దస్త్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న 14 మందిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపర్చగా సివిల్ కోర్ట్ జడ్జి దీపా దైవకృప ఒక్కొక్కరికి రూ.1,000 వేయి చొప్పున జరిమానా విధించారని ఎస్ఐ ఎస్.శివప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారందరికీ ఎస్ఐ అవగాహన కల్పించారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ చిట్టిబాబు ఉన్నారు.

కలెక్టర్ ఆదేశాలతో ఇంటర్‌లో అడ్మిషన్

అమలాపురం : మురమళ్ళకు చెందిన వారణాసి నాగసాయి రమ్య అనే విద్యార్థినికి కలెక్టర్ ఆదేశాలతో విద్యానిధి కళాశాలలో ఇంటర్‌లో అడ్మిషన్ ఇచ్చారు. రమ్య తండ్రి సత్యనారాయణ 15 రోజుల క్రితం చనిపోయారు. విద్యార్థిని ఆలనాపాలనా చూసేవారు లేరు. దీంతో గ్రామ పెద్దలు గత నెల 31న జరిగిన స్పందనలో కలెక్టర్‌కు అర్జీ పెట్టారు. దీనికి స్పందించిన కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాలతో ఐసిడిఎస్ ద్వారా విద్యార్థిని కుటుంబానికి పింఛన్ అప్పగించారు. రమ్య పదోతరగతి పూర్తి చేసుకుని ఇంటర్ విద్య కోసం కలెక్టర్‌ను అభ్యర్థించింది. ఈ మేరకు పట్టణంలోని విద్యానిధి జూనియర్ కళాశాలలో బైపిసి గ్రూపులో యాజమాన్యం సీటును కేటాయించింది. ఈ కార్యక్రమంలో కామన్ల్ పీఠం ప్రతినిధి దుర్గారావు, విద్యానిధి సంస్థల అధినేత నాయుడు, ప్రిన్సిపల్ సుధీర్‌బాబు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి

కొత్తపేట : యువత సన్మార్గంలో నడుస్తూ సమాజాభివృద్ధి, దేశాభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించాలని ఎక్సైజ్(ఎస్ఇబి) సిఐ కె.శ్రీనివాసరావు సూచించారు. విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్.అరుణకుమార్ అధ్యక్షతన ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.రాజు పర్యవేక్షణలో అక్రమ మద్యం నాటు సారా- నిర్మూలనపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు, మద్యానికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.నాగేశ్వరరావు. అంకమరావు, డాక్టర్ డిసిహెచ్.పాపారావు, హెచ్ఎస్ఎన్ఎస్.పవన్‌కుమార్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యన్నపాత్రుడు అరెస్టు అప్రజాస్వామికం

రాజోలు : మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారుడిని సిఐడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని టిడిపి పార్లమెంట్ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకటరమణ ఖండించారు. శుక్రవారం రాజోలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారిపై ఈడీ, ఐటి, సిబిఐ సంస్థలను ఉపయోగించి కక్షసాధింపులకు పాల్పడుతుంటే రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం సిఐడిని ఉపయోగించి ప్రతిపక్షాలపై దాడి చేస్తున్నదన్నారు. అయ్యన్నపాత్రుడు పోర్జరీ కేసుల్లో ఉంటే చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలి గాని అమరావతి నుంచి సిఐడి పోలీసులు వెళ్లి అర్ధరాత్రి తలుపులు బద్దలుకొట్టి అరెస్టు చేయడం దారుణమన్నారు.

పిడింగొయ్యిలో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ పిడింగొయ్యి సచివాలయం-1 పరిధిలోని బుచ్చయ్యనగర్‌లో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పాల్గొన్నారు. బుచ్చయ్య నగర్‌లో 225 కుటుంబాలు, పిడింగొయ్యిలో 380 కుటుంబాలను కలిశారు. ప్రభుత్వ పథకాలను వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధి లైట్లు, విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీ సమస్యలు పలువురు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా చందన మాట్లాడారు. సిఎం ఆదేశాల మేరకు గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు విధిగా కృషి చేస్తామని పేర్కొన్నారు. తమకు గొర్రెలను సబ్సిడీపై అందించాలని పలువురు గొర్రెల పెంపకందారులు వారిని కోరారు. గొర్రెలు, మేకలు అభివృద్ధి కమిటీ ద్వారా సబ్సిడీ వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.రాజు, చిన్నం ఆనంద్, ఎం.బంగారురాజు, జె.రాజు, వై.నాగరాజు, ఎం.రమణ, పి.మెవదనాగేశ్వరరావు, ఎం.వెంకన్న, ఎస్.ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

జి.రాగంపేటలో న్యాయవిజ్ఞాన సదస్సు



పెద్దాపురం : మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ జె.బెన్నయ్యనాయుడు ఆదేశాల మేరకు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి.హర్ష అధ్యక్షతన శుక్రవారం జి.రాగంపేటలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో న్యాయవాదులు పలు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మడికి రాంబాబు, ఎస్.విశాలాక్షి, పారా లీగల్ వాలంటీర్లు ఆకుల మురళీకృష్ణ, నూతలపాటి అప్పలకొండ, మాసా చందర్రావు, ఎస్ఐ జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

13న విశ్వబ్రాహ్మణుల వనసమారాధన

రాజమహేంద్రవరం : రాజమహేంద్రవరం వడ్రంగి పనివార సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవగుప్తపు శ్రీనివాస్ అధ్యక్షతన నగరంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు నక్కా చిట్టిబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ నెల 13న 10వేల మందితో బెస్ట్‌ప్రైస్ వద్ద గల చెరుకూరి వీర్రాజు తోటలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన నిర్వహిస్తున్నామన్నారు. నగరంలో అన్ని సంఘాల వారు కుటుంబ సభ్యులతో వచ్చి దీన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ మేరకు ముద్రించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సర్వసభ్య సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి పి.వీరబాబు, వైస్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం, నాయకులు వీరమల్ల సత్తిబాబు, తాళబత్తుల భాస్కరరావు, లోవరాజు, నక్క బుజి, పి.కోటేశ్వరరావు, నక్కా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలి

కాజులూరు : గృహ నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని డిఎల్‌డిఒ అడపా నారాయణమూర్తి ఆదేశించారు. శుక్రవారం జగన్నాథగిరి, పెనుమళ్ల, ఐతపూడి గ్రామాల్లో సచివాలయాలు, ఆర్‌బికెలు, గృహనిర్మాణాల పనులను ఆయన పరిశీలించారు. అంద్లంగి జగనన్న లేఅవుట్ గృహనిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం అందించిన అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. నిర్మాణాలు పూర్తయితే బిల్లులు చెల్లించడానికి అవకాశం ఉంటుందన్నారు. నిర్మాణాలు చేసుకోకపోతే ఆ స్థలాలు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి ఎంపిఇఒ ఇందిరాదేవి, పంచాయతీ కార్యదర్శులు ఈశ్వరీ, సూర్యప్రకాశ్, హౌసింగ్ అధికారులు ఉన్నారు.

పారదర్శకంగా భూముల రీసర్వే

కాకినాడ కార్పొరేషన్ : జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకంలో భాగంగా చేపట్టిన భూముల రీసర్వేను పారదర్శకంగా, సమర్థవంతగా చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ కోరారు. స్మార్ట్‌సిటీ కార్యాలయంలో శుక్రవారం అడ్మిన్ కార్యదర్శులు, విఆర్‌ఒలు, ఇతర సిబ్బందికి ఈ అంశంపై మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ ఇచ్చారు. సచివాలయాల వారీగా ఏ సర్వే నంబర్‌లో ఏ భవనం ఉంది? యజమాని ఎవరు? అసెస్‌మెంట్ నెంబర్ ఏమిటి? అనే అంశాలను సమగ్రంగా సిద్ధం చేసి ఆయా సమాచారాన్ని సర్వేనంబర్‌తో సరిచూడాలన్నారు. అనంతరం డ్రోన్ సర్వేకు సమాయత్తం కావాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, డిప్యూటీ సిటీప్లానర్ హరిదాసు, అసిస్టెంట్ సిటీప్లానర్ నాగశాస్త్రులు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికులకు పని కల్పించండి

ప్రజాశక్తి - ఐ.పోలవరం

గ్రామీణ ఉపాధి కూలీలకు పని కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. మండలంలో జి.వేమవరం, గుత్తెనదీవి పంచాయితీ పరిధిలో ఉన్న అడ్డాలకాలువ వద్ద శుక్రవారం ఉపాధి కులీలతో సమావేశం నిర్వహించారు. కూలీలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ క్రాప్ హాలీడే కారణంగా పనుల్లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అయినా అధికారులు పట్టించు కోవట్లేదన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌ను ప్రశ్నిస్తే పని లేకుండా చేస్తున్నారని తెలిపారు. రెక్కడితే కానీ డొక్కాడని తమకు పనులు కల్పించాలని కోరారు. కుటుంబ పోషణ కష్టంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. ఈనెల 24,25,26 తేదీలలో ముమ్మిడివరంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ముమ్మిడివపు సుబ్బారావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సమ్మిడి నాగేశ్వరరావు, సిహెచ్.వెంకటరెడ్డి, పద్మ, లావణ్య, ఎం.గౌరి, రామారావు పాల్గొన్నారు



సమావేశంలో పాల్గొన్న ఉపాధి కూలీలు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తాళ్లరేవు

గాడిమొగ పంచాయతీ పరిధిలో రూ.18.70 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు స్థానిక సర్పంచ్ కామాడి గోవలక్ష్మి శంకుస్థాపన చేశారు. గాడిమొగ హైస్కూల్ వద్ద కాలువకు ఫెన్సింగ్, డ్రయినేజీపై బల్లలు, సిసి డ్రయిన్, పైపులైన్ తదితర పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఇఒపిఆర్‌డి రమణ, ఉప సర్పంచ్ కె.లోకేష్, వార్డు సభ్యులు డి.నాగేంద్ర, పి.రాంబాబు, నల్లి అనంత లక్ష్మి, నాయకులు కె.మాతరాజు, వనుం నూకరాజు, ఆర్.సాగర్, ఇంజినీరింగ్ సిబ్బంది కరీమ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ గోవలక్ష్మి

వాటర్ ప్లాంట్‌ను ధ్వంసం చేయొద్దని ధర్నా

ప్రజాశక్తి - కాకినాడరూరల్

తూరంగి అల్లూరి సీతారామరాజు కాలనీలో వాటర్ ప్లాంట్‌ను ధ్వంసం చేయకుండా పార్క్ స్థలంలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టాలని కాలనీ వాసులు శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ కన్వీనర్ చింతపల్లి అజయ్ కుమార్ మాట్లాడారు. తాగునీటి కోసం జరిగిన పోరాటాల కాలంలో 2010లో ఎంఎల్ఎ కురసాల కన్నబాబు మహాలక్ష్మి నగర్, డ్రైవర్స్ కాలనీ , అల్లూరి సీతారామరాజు కాలనీల్లో రూ.45 లక్షలతో మూడు వాటర్ ప్లాంట్లను నిర్మించారని తెలిపారు. నేడు అల్లూరి సీతారామరాజు కాలనీలో ప్లాంట్ భవనానికి మరమ్మతులు చేసి లైబ్రరీగా, కంప్యూటర్ శిక్షణా కేంద్రంగా ఆధునికీకరించాలని కోరారు. అంతేకాని ఆప్లాంట్‌ను ధ్వంసం చేసి దానిపై కమ్యూనిటీ హాలు నిర్మాణం చేస్తామనడం తగదన్నారు. కమ్యూనిటీ హాలుకోసం మంజూరైన రూ.10 లక్షలను దుర్వినియోగం చేకుండా పార్క్ స్థలంలో కమ్యూనిటీ హాలు నిరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వేపాడ శ్రీను, పుప్పాల గోవిందరాజులు , వేపాడ శ్రీనివాసు, కణితి రాంబాబు, బలసాడి నూకరాజు, దుర్గ, పోట్నూరి జయప్రకాష్, కణితి సతీష్, చిట్టిమేను అప్పలనర్స, ప్రసాద్, భవానీ, లక్ష్మీ, వేపాడ రాజా, మేడిశెట్టి దుర్గ, రత్నం, బలసాడి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

బీమా చెల్లింపులో పంట కోత ప్రయోగం కీలకం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పంటల బీమా పరిహారంల పంట కోతల ప్రయోగం కీలకమని కాకినాడ జిల్లా ఛీఫ్ ప్లానింగ్ అధికారి పి.త్రినాథ్ పేర్కొన్నారు. అచ్చంపేట ఆర్‌బికె పరిధిలో కొప్పవరంలో రైతు పేపకాయల శ్రీనివాసు పొలంలో పంట కోత ప్రయోగం చేపట్టారు. ఎకరాకు సుమారు 28 బస్తాలు దిగుబడి వచ్చినట్లు గుర్తించారు.ప్రతిగ్రామంలో నాలుగు పంట కోతల ప్రయోగాలు నిర్వహించి దాని ప్రకారం బీమా పరిహారం చెల్లిస్తామని సిపిఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌ఒ దుర్గాప్రసాద్, ఎఇఒ ఎంవి.సతీష్, విఎఎ ఎంవివి.రమణ, రైతులు పాల్గొన్నారు

సత్యదేవునికి రూ.కోటి ఆదాయం

ప్రజాశక్తి - అన్నవరం

కార్తీకమాసం సందర్భంగా అన్నవరం సత్యదేవునికి తొలి ఏకాదశి శుక్రవారం రోజున సుమారు కోటి రూపాయలు ఆదాయం లభించింది. ఏకాదశి పర్వదినం కావడంతో అధికారులు భక్తుల రద్దీకి తగ్గట్టుగా గురువారం రాత్రి నుంచి సేవా టికెట్లు అందించారు. వ్రత మండపాలు వద్ద ఇబ్బందులు లేకుండా పురోహితులు 8,500 వ్రతాలు నిర్వహించారు. ఈ వ్రతాలు కారణంగా రూ.54 లక్షలు ఆదాయం లభించింది పదివేల మంది స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. దేవస్థానం ఇఒ ఎన్‌విఎస్ఎన్.మూర్తి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. రద్దీ ఎక్కువ ఉండటంతో కొంత మంది చోరులు వారి చేతులకు పనిచెప్పారు. పలువురి వస్తువులు, నగదు దోపిడీకి గురయ్యారని పలువురు భక్తులు వాపోయారు. అయితే దీనిపై ఎవరూ ఫిర్యాదు చేయనట్టు సమాచారం.



సిఎం జగన్‌ను కలిసిన దొరబాబు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డిలో ఇథనాల్ పరిశ్రమ శంకుస్థాపనకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌ను ఎపి స్టేట్ హౌసింగు కార్పొరేషన్ చైర్మన్, వైసిపి పెద్దాపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి చెల్లుబోయిన వేణుతో కలిసి సిఎంకు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

ముగిసిన శిక్షణ తరగతులు

సామర్లకోట రూరల్ : సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో మూడురోజులుగా జిల్లా పరిషత్, పంచాయతీరాజ్‌కు చెందిన జూనియర్ అసిస్టెంట్లకు, టైపిస్టులకు జరుగుతున్న శిక్షణ శుక్రవారంతో ముగిసింది. జాబ్ చార్టు ప్రకారం పే పిక్సేషన్, సిసిఎ రూల్స్, కాంట్రాక్టు రూల్స్, పెన్షన్ ఫిక్సేషన్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. శుక్రవారం సమాచార హక్కు చట్టంపై రిటైర్డు ఇఒపిఆర్‌డి యు.సన్యాసిరావు అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ఇటిసి ప్రిన్సిపల్, డిప్యూటీ సిఇఒ జె.వేణుగోపాల్ సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఐదు జిల్లాల ఉద్యోగులు, ఇటిసి ప్యాకల్టీలు, సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి ఎంపిక చేసిన ఆపద మిత్ర వలంటీర్లకు 3,4 బ్యాచ్‌లుగా సోమవారం నుంచి శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ వేణుగోపాల్ చెప్పారు.

100 రోజులు ఉపాధి పనులు కల్పిస్తాం

ప్రజాశక్తి - కాజులూరు

100 రోజులు ఉపాధి హామీ పనులు కల్పించేందుకు కృషి చేస్తామని ఎపిఒ పి.తేజస్వి తెలిపారు. శుక్రవారం కోలంక సచివాలయ ఆవరణలో ఉపాధి పనులు గుర్తింపుపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఒ మాట్లాడారు. మండలంలో 23 గ్రామాల్లోనూ గ్రామ సభలు నిర్వహించామన్నారు. ముతుకుమిల్లి, మసానిపాలెం, పల్లిపాలెం గ్రామల్లో గ్రామసభలు నిర్వహించాల్సి ఉందన్నారు. మండలంలో 11 వేల జాబ్ కార్డులున్నాయన్నారు. వ్యవసాయ పనుల అనంతరం ఉపాధి పనులు కల్పించాలని పలువురు కోరారు. దీనిపై ఎపిఒ మాట్లాడారు. ఈ విషాయన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కోలంకలో 73 పనులు గుర్తించామని, 1800 జాబ్ కార్డులు ఉన్నాయన్నారు. పంచాయతీల తీర్మానం అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు పంపి ఆమోదం పొందిన తరువాత పనులను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుబ్బల మౌనిక, ఎంపిటిసి సభ్యులు పంపన పద్మావతి, టెక్నికల్ అసిస్టెంట్ సరస్వతి, ఫీల్డ్ అసిస్టెంట్ మునీంద్రకుమారి పాల్గొన్నారు.

13న విశ్వబ్రాహ్మణుల వనసమారాధన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం వడ్రంగి పనివార సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవగుప్తపు శ్రీనివాస్ అధ్యక్షతన నగరంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు నక్కా చిట్టిబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ నెల 13న 10వేల మందితో బెస్ట్‌ప్రైస్ వద్ద గల చెరుకూరి వీర్రాజు తోటలో విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన నిర్వహిస్తున్నామన్నారు. నగరంలో అన్ని సంఘాల వారు కుటుంబ సభ్యులతో వచ్చి దీన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ మేరకు ముద్రించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సర్వసభ్య సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి పి.వీరబాబు, వైస్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం, నాయకులు వీరమల్ల సత్తిబాబు, తాళబత్తుల భాస్కరరావు, లోవరాజు, నక్క బుజి, పి.కోటేశ్వరరావు, నక్కా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు పేరుతో సెల్‌ఫోన్ చోరీ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పోలీసు పేరుతో సెల్‌ఫోన్ చోరీ చేసిన ఘటన మండలంలో బొబ్బర్లంకలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బొబ్బర్లంకు చెందిన జంగా సంధ్య బ్యారేజీ రోడ్డు పక్కన పూతరేకులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తోంది. ఒక గుర్తు తెలియని దుండగుడు నేను పోలీసునని, రాజమహేంద్రవరంలో మా సారు పూతరేకులు తెమ్మన్నారని నమ్మ బలికాడు. 30 బాక్సులు కావాలని చెప్పాడు. డబ్బులు ఫోన్‌పే చేస్తానంటూ చెప్పాడు. సంధ్య ఫోన్ నుంచి తన ఫోనుకు రూ.1 వేయమన్నాడు తన ఫోన్ పే నుంచి డబ్బులు వేస్తుండగా పాస్‌వర్డ్‌ను గమనించిన ఆ వ్యక్తం ఆమెను మాటల్లో పెట్టి ఫోన్ తీసుకుని పరారయ్యాడు. వెంటనే బ్యాంక్ ఖాతాను చూసుకోగా అందులో రూ.46వేలు మాయమైనట్టు గుర్తించింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

టైలరింగ్ షాప్‌నకు నిప్పు

ప్రజాశక్తి- కరప

మానసిక రుగ్మతతో బాధపడుతున్న ఒక వ్యక్తొలంగి గ్రామం కొప్పిశెట్టి వారి పేటలో టైలరింగ్ షాపునకు నిప్పు పెట్టాడు. దీంతో షాపులో ఉన్న కుట్టుమిషన్లు, దుస్తులు ఇతర సామగ్రి కాలిబూడిదయ్యాయి. కొప్పిశెట్టి లోవరాజు వికలాంగుడు. భార్యతో కలిసి టైలరింగ్ వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నాడు. అదే పేటలో నివసిస్తున్న ఒక వ్యక్తి మానసిక రుగ్మతతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో తన భార్యతో అక్రమ సంబంధం ఉన్న వ్యక్తికి దుస్తులు కుట్టాడనే నెపంతో గురువరం అర్ధరాత్రి లోవరాజు షాపునకు నిప్పుపెట్టాడు. స్థానికులు ఆ వ్యక్తిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. రోడ్డున పడ్డ లోవరాజు కుటుంబాన్ని మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి పరామర్శించారు. ఆర్థిక సాయం అందించి ధైర్యం చెప్పారు. వారి వెంట మాజీ ఎంపిపి జి.శీనివాసరావు, బొంగా సింహాద్రి తదితరులున్నారు.

'చెత్త' ట్రాక్టర్ల వేలం ఎప్పుడు?

పంచాయతీ ఆదాయానికి గండి

ఆవరణలోనే వదిలేసిన వైనం

ప్రజాశక్తి - ధవళేశ్వరం

ధవళేశ్వరం పంచాయతీ తీరుపై స్థానికంగా విమర్శలు వినిపిస్తున్నాయి. పంచాయతీ ఆవరణ పాతసామన్ల షాపును తలపిస్తోంది. పనికిరాకుండా ఉన్న చెత్త ట్రాక్టర్లు, చెత్త రిక్షాలను పంచాయతీ ఆవరణలోనే వదిలేశారు. గతంలో పంచాయతీకి సంబంధించిన మార్కెట్‌లో ఆసీల వేలంతో పాటు పాత చెత్త ట్రాక్టర్లు, పాత దినపత్రికలకు సంబంధించి వేలం ప్రకటన





ఇచ్చారు. అయితే పాత చెత్త ట్రాక్టర్లకు మాత్రం వేలం వేయకుండా వదిలేశారు. అవి ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ మరింత శిథిలమవుతున్నాయి. పంచాయతీ ఆవరణ పాత ఇనపసామానుల దుకాణాన్ని తలపిస్తోంది. ఏకంగా పదుల సంఖ్యలో పనికిరాని చెత్త ట్రాక్టర్లు పంచాయతీ ఆవరణలోనే సాక్షాత్కారమిస్తున్నాయి. ధవళేశ్వరం పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శి వచ్చినా ఇంకా వీటిపై దృష్టిపెట్టకపోవడంపై పలు విమర్శలు వినిపస్తున్నాయి. ఇప్పటికైనా పాత ట్రాక్టర్లకు, ట్రై రిక్షాలకు తక్షణం వేలం నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

సత్తిబాబుకు పలువురి సంతాపం

ప్రజాశక్తి- తాళ్లరేవు

అకాల మరణం చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త కొండమూరి సత్తిబాబు (బీబులు)కు పలువురు సంతాపం తెలిపారు. ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, అమలాపురం పార్లమెంట్ ఇన్‌ఛార్జి గంటి హరీష్‌మాథూర్, సత్తిబాబు భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, ఎఎంసి మాజీ చైర్మన్ మందాల గంగసూర్యనారాయణ, టిడిపి నాయకులు మోపూరి వెంకటేశ్వరరావు తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.